


# ఆటబొమ్మలు

కె. మీరాబాయి

"మా వాడి స్నేహితుడి పెళ్ళికని ఖమ్మం వెళ్తు కొచ్చాము, రేపు ఉదయం మీయింటికొస్తున్నా శ్రీవారికి సెలవులేదుట. ఆయన రావడం లేదు. బావగారికి నా నమస్కారాలందజేయి ... మిగతా విశేషాలు నేనొచ్చాక చెప్తా...నీ రాధ"

ఉత్తరం చదవటం ముగించేసరికి ఎందుకో గుండెలో సన్నగా దడ మొదలయింది. ఏదో తెలియని భయం - ఆందోళన రాధ ఇక్కడికి రావటం నాకిష్టంలేదు...ఆయనకి విషయం తెలిస్తే ఎగిరి గంతేస్తారు. నాకు తెల్సు...కానీ నేనది సహించలేను...ఏం చెయ్యాలి? నీరసంగా కుర్చీలో కూలబడ్డాను.

రాధ నాస్నేహితురాలు. నేనే ఆపిల్లను ఆయనగారికి పరిచయంచేసాను. పోయిన ఏడాది దసరా పండుగకు మా అత్తగారి ఊరు మైసూరు వెళ్ళాం. వెళ్ళేముందు ఆయనతో అన్నాను.

"ఏమండీ "రాధ" అని చెప్పానే...తను బెంగుళూరులో వుంది మన పెళ్ళికికూడ రాలేకపోయింది పాపం. ఒకపూట అక్కడ దిగి వెడదామా?"

ఆయన సరే నన్నారు బెంగుళూరోదిగి చామరాజ పేటంతా వెదకి చివరకు శంకరపురం దగ్గర వున్న వాళ్ళిల్లు కనుక్కున్నాం. సంభ్రమంగా ఆహ్వానించింది రాధ. ఆయనను పరిచయం చేయగానే కొంటెగా నవ్వుతూ అడిగింది.

"ఏం బావగారూ! డా. చంద్రశేఖర్‌గారి శిష్యరికం చేస్తున్నారా?"

మొదట అర్థం కాకపోయినా తర్వాత తేరుకుని మొహమాటంగా నవ్వేరాయన. నాకు చచ్చేంత సిగ్గనిపించింది దీనిసిగ్గు లేనితనం చూసి

"చాల్లేకాని కాస్త మామొహాన ఇన్ని కాఫీనీళ్ళ మయినా పోస్తావా" అన్నాను.

హడావుడిగా వంటింట్లోకి దారితీసింది రాధ. కూడా వెళ్ళాను నేను. తిరాపాలుపొంగొచ్చే సమయానికి చటుక్కున లేచింది రాధ. "అయ్యో నా మతి మండ పాపం మీవార్ని అలా వాసాలు లెక్కపెట్టమని కూర్చోబెట్టేశాను. ఉండు మా ఆల్బం అన్నా యిచ్చివస్తా" అంటూ వెళ్ళింది.

అయిదు నిముషాలయినా వెళ్ళిన మనిషి వచ్చే జాడ కన్పించకపోతే నేనే కాఫీ కలిపి తీసుకువెళ్ళా.

ఆయన సోఫాలో కూర్చుని ఒళ్ళో ఆల్బం పెట్టుకుని చూస్తుంటే ఆ సోఫా వెనుక చేతులాన్చి నిలబడి వంగి ఒక్కొక్కరి గురించి చెప్తోంది రాధ. తలెత్తితే ఆయనకు రాధ తల తగిలేలావుంది. దేనికో గలగలా నవ్వుతూ తలెత్తి నన్ను చూసింది.

"అరే! అలా నిలబడిపోయావేం కాఫీ నీవే కలపేశావా! సారీ...మీ శ్రీవారే నన్ను వెళ్ళనీయకుండా కొంగుబట్టి ఆపేసారు, 'ఇందులో వున్న వాళ్ళెవరో నాకేం తెల్సు!' అంటూ" నవ్వుతూ ముందుకువచ్చి ఆయనకో కప్పు అందించి తానో కప్పు తీసుకుంది.

ఎంత పరిహాసమని సరిపెట్టుకుందామన్నా

ఎందుకో నాకు దాని మాటలు నచ్చలేదు. మాట్లాడకుండా కూర్చున్నాను కాఫీ సిప్ చేస్తూ.

"మా ఆయనా ఇలాగే సిద్ధి వినాయకుడిలా కూర్చుంటారు. ఓ మాటా మంతీ లేకుండా. నాకు చిరాకెత్తుతుందా వాటం చూస్తే ..! మీరెలా వేగుతున్నారండీ బాబూ ఈ మూగ బొమ్మతో?" ఆయనతో అని, అంతలో నాకేసి తిరిగి అడిగింది.

"మీవారింత మాటకారులని చెప్పనేలేదే నాతో?"

"బలాబలాలు తేల్చుకుందామని నువ్వెక్కడ రంగంలోకి దిగుతావోనని భయం వేసింది." అన్నా చిన్నగా నవ్వేసి.

భోజనాలయ్యాక అందరం డ్రాయింగు రూములో చేరాం! రాధ మొగుడు పేపరు పట్టుకొని కూర్చున్నాడు. నాకేమో నిద్ర ముంచుకొస్తున్నది. కానీ రాధ కబుర్ల ప్రవాహం తెగలడంలేదు. అందులో ఏ కొద్ది భాగమో నాతో చెప్పింది ..చాలామట్టుకు ఆయనకే చెప్పింది ఆ అతివనువుకు వాళ్ళాయన ఏమనుకున్నాడో తెలియదుగానీ, పరాయిస్త్రీలతో ఎప్పుడుగా మాట్లాడని మావారు కూడా సలాసాగా నవ్వుతూ మాట్లాడుతుంటె నాకు మహా చీకాకు కలిగింది... ఆయనమీద కోపమూ వచ్చిందా క్షణాన.

సాయంత్రం రైలెక్కాక తేలికగా ఊపిరి తీసుకున్నాను. దార్లో అన్నారాయన. "మీ రాధ చాలా చలాకి పిల్లకదూ? ఎలాటి వాళ్ళనూ ఇట్టే ఆకట్టుకుంటుంది!"

"కానీ వయసుకు తగ్గ గాంభీర్యం లేకపోతే వెకిలిగా కూడా అనిపిస్తారు" అనుకోకుండానే అనేసాను.

మైసూరులో పదిహేనురోజులు గడిపి తిరిగి హైద్రాబాదు బయలుదేరేముందు ఆయన అడిగారు.

మీ రాధకు రాయలేదా వెడుతున్నామని? పాపం స్టేషన్‌కి వస్తానందిగా."

"ఆ పోనిద్దురూ! మొన్ననేగా చూసాను ఇప్పుడు మళ్ళా దానికి అనవసర శ్రమ! అదీకాక అడ్రసు రాసుకున్న కాగితంకూడా ఎక్కడో పారేసానులా వుంది .." చటుక్కున అబద్ధమాడాను.

"అందులో శ్రమేముంది· చెప్పకుండా వెళ్ళిపోతే ఆవిడ ఏమన్నా అనుకోవచ్చు. అడ్రస్ నేను డైరీలో రాసుకున్నా" నంటూ అప్పటికప్పుడు నాచేత ఉత్తరం రాయించారు.

అన్నట్టుగానే రాధ స్టేషనుకు వచ్చింది. అసలే రాధ అందమైనది, అందులోనూ అప్పుడు అయిదో మాసమనుకుంటా మరీ అందంగా విందుగా కనబడుతూంది. రాగానే ఏవో పొట్లాలు ఆయన చేతికందించి నవ్వుతూ అడిగింది.

"ఏమండీ, బావగార్కి..! మీరు రాయించేరా ఉత్తరం? కామూయే రాసిందా?

"ఏం ఎందుకొచ్చిందా సందేహం?" కాస్త విసురుగానే అడిగాను.

అంత కోపమెందుకే కామూ? తమకన్న అందమైన స్త్రీలతో భర్త సరదాగా మాట్లాడితే ఆడవాళ్ళు సహించలేరట గదా... అందుకని తమాషాగా అడిగాను."

'ఉన్న మాటంటే ఉలుకే కదండీ మరి' నావైపు ఓ చూపు విసిరి రాధతో అంటూ నవ్వా" రాయన

నేనే, మాట్లాడకుండా కూర్చున్నాను, ట్రెయిన్

# రత్నాలరాసులు

## లేచి రమ్ము!

కపెర్నహోము అనే ఆ నగర ప్రధాని వ్యాకుల చిత్తుడై, ఆ మార్గాన పోతున్నాడు. సమాజంలో పేరెన్నికగన్న ఆ వ్యక్తి, అనేకమంది దాస దాసీలు కలవాడు, పాదచారియై ఆ విధంగా ప్రయాణిస్తుండటం చూచేవారికి వింతనిపించింది.

ఎందుకాయనంతగా కంగారు పడుతున్నాడనే కుతూహలం మీకు కలుగుతుంది కదూ. అతని ప్రియబిడ్డకు దారుణమైన వ్యాధి కలిగింది. అతి ప్రమాదకరమై మరణకరమైన ఆ వ్యాధి ఎన్ని మందులు వాడినా ఆ వ్యాధి నెమ్మదించక, మరీ దిగజారుతున్న ఆమె ఆరోగ్యంచూసి కుమిలిపోయాడు. ఏం చెయ్యాలో తోచక యేసు అను ఆ ప్రవక్తను ప్రాధేయపడి, తన కుమార్తెను బ్రతికించుకోవాలని ఆ విధంగా పరుగులు తీస్తున్నాడు.

యేసు అతనిమొర నాలకించాడు. అతని వెంట అతని యింటికి బయలు దేరాడు. కాని మధ్యలోనే అవాంతరం అతని దాసుడొకడా తని కెదురువచ్చి. అయ్యా! అమ్మాయి కన్నుమూసింది. అన్న విషాద వార్తను వినిపించాడు. ఆ అధికారి నిలువునా క్రుంగిపోయాడు. కాని యేసు భయపడక విశ్వసించు. అని ఓదార్చాడు. ఆ అధికారి తెప్పరిల్లి ఏసు వెంట ఇంటికి నడిచాడు. శాశ్వతంగా నిద్రపోయిన ఆ చిన్నది, చిన్నదానా! లేచి రమ్ము అన్న పిలుపు విని నిద్రలేచినట్లు లేచి కూర్చుంది. అంతా చకితులయ్యారు.

నేస్తం!

లోకములో అంతా పాపులే! నీతిమంతులొక్కరులేరు అని బైబిలు గ్రంథం చెప్తున్నది. క్రీస్తు వచ్చి దేవునికి దూరస్థులమైన మనకి సువార్తను ప్రకటించాడు. మనము చేసిన అపరాధముల చేత చచ్చినవారమై యున్నప్పుడు, కరుణాసంపన్నుడైన దేవుడు తన మహా ప్రేమనుబట్టి మనలను బ్రతికించాడు. భౌతికంగా, విర్జీవులమై శ్మశాన వైరాగ్యంతో జీవిస్తున్నవారికి, జీవన్మృతులకు అమృతదానం చేయుటకే ఏసు దిగి వచ్చాడు. యీ లోకంలో శాంతి, ప్రశాంతత కావాలంటే ఏసు మనలని పాపములో నుండి పవిత్రతలోనికి, జీవన్మృత నుండి అమరత్వానికి నడపాలి.

ఆయనను విశ్వసించిననాడే నీవు పవిత్రుడవు!

ఇంకా విపులంగా తెలుసుకోవాలంటె మాకు వ్రాయండి.

"భార్గవ"

ఉచితం ఉచితం ఉచితం

మీ ఇంట్లో కూర్చుని బైబిల్ పరిశోధనమీద చక్కటి సర్టిఫికేటు పొందాలన్నా, బైబిల్‌కి సంబంధించిన అందమైన పుస్తకాలు కావాలన్నా ఒక కార్డుమీద మీ అడ్రస్‌తో స్పష్టంగా వ్రాయండి. పోస్టు ఖర్చులుకూడా మావే.


మా చిరునామా:
ఎస్. జాన్ డేవిడ్
నిరీక్షణ
పోస్టు బాక్సు . 12
చిలకలూరిపేట.(గుంటూరు జిల్లా)



Gospel Message Inserted By
Mr. S. John David, 'NIREEKSHANA', Chilakaluripet (A. P.)

కదు లుండగా మా వారన్నారు. మరి మీరు మా యింటి కెప్పుడొస్తారు? మీరో సారి వచ్చేదాక మేం మళ్ళా రాము సుమండీ!"

"ఆ వైపుకు వస్తే తప్పకుండా మీ యింట్లో దిగి వెడతాను లెండి!" అంటూ.

"ఏమే కామూ అసలైన స్నేహితురాలివి నువు పిలవక పోయినా ఆయన పిలిచారు... నాకు హైద్రాబాదు చూపించవా ఏమిటి?" అనడిగింది.

"ఆయన పిలిస్తే నేను పిలిచి నట్టే లేద్దూ... అయినా నీకు నా పిలుపుకావాలా ఏమిటి ప్రత్యేకంగా అన్నా నవ్వటానికి ప్రయత్నిస్తూ.

* * *

నేను 'నోరార రమ్మని పిలవక పోయినా వస్తూంది. ఆడవాళ్ళకు అసూయ ఎక్కువని అను కునే వాళ్ళని అనుకోకండి గానీ నేను మాత్రం ఆ అతి చనువును సహించలేను. దీనికేదయినా చెయ్యాల్సింది. అనుకున్న దృఢంగా.

సాయంత్రం ఆయన రాగానే అలవాటు ప్రకా రం అడిగారు "ఉత్తరా లేమయినా వచ్చాయా!" అని.

"లేవు! రోజా ఎక్కడినుండి వస్తాయి?" అన్నా అబద్ధం చెప్తున్నందుకు మనసు పీకుతున్నా!

రాత్రి ఆయన మంచి మూడ్‌లో వున్నప్పుడు దగ్గరికి చేరి గోముంగా అడిగాను" ఏమండీ! ఎన్నాళ్ళనుంచో ఆశ పెడుతున్నారు. గండిపేటకు తీసుకు వెడతానని ...రేపు సెలవేగా వెళ్దాం మండీ!"

"హఠాత్తుగా గుర్తొచ్చిందేం నీకు!" ఓహో! కోరికలు కోరే సమయం కదూ పావం! అన్నారు చిలిపిగా నవ్వుతూ:

సిగ్గుపడి తలత్రిప్పుకొని ముసి ముసిగా నవ్వు కున్నాను.

"సరే! అలాగే వెళ్దాంగానీ మరి జీడిపప్పు, పకో డీలు చేసి పట్టుకొస్తావా?" అన్నారు షరతు పెడు తున్నట్టు.

"మీరడగాలే గానీ ఏమి చెయ్యమన్నా చేస్తా!" అన్నా నవ్వుతూ!

* * *

అనుకున్నట్టుగానే పొద్దున్నే ఇంటికి తాళం వేసి టాక్సీలో బయలు దేరాము.

తిరిగినంతసేపు తిరిగి చూడాల్సినవన్నీ చూసి అలసటగా కూలబడ్డాం ఓ చోట. తెచ్చిన తినుబండా రాలు ఖాళీ చేసాక ట్రాన్సిస్టర్ ట్యూన్ చేసి పుస్త కం చదువుకో సాగారాయన.

నేను కూడా వెనక్కి వాలి కూర్చున్నా కానీ మెదడుకు మాత్రం విశ్రాంతి దొరకలేదు. నా ఆలో చనలింకా రాధ చుట్టూనే పరిభ్రమిస్తున్నాయి.

"రాధకొడుకెవరి పోలికో! దాని పోలిక వస్తే అందంగా వుంటాడు... ఈ సరికి ఇంటికొచ్చి తాళం చూచి నిరాశపడి వెళ్ళిపోయి వుంటుంది ... పావం శ్రమపడి వచ్చిన మనిషి ఈ విధంగా నొప్పించడం న్యాయం కాదేమో. కానీ రాధ మగ వాళ్ళతో అంత పూసుకు తిరగడం బావులేదు. నేనే కాదు నా స్థానంలో మరొకరున్నా ఇలాగే చేసేవా రేమో .. అయినా రాధ పెళ్ళయ్యాక కూడా ఏమీ మారలేదు. కాలేజీ రోజుల్లోలాగే వుంది ఇప్పుడు కూడా" అనుకుంటుంటే ఆ రోజులు గుర్తుకు వచ్చాయి.

* *

పి. యు సి. నుండి బి. ఎ పూర్తయ్యేదాక నేను, రాధ, శాంతి ముగ్గురం కలిసి చదివాం. బి.ఎ. లో ఒకే గ్రూపు తీసుకోవడమేకాక త్రిమూర్తు లన్న నామాన్నికూడా పొందాము. కానీ ఎంచేతో శాంతి నేనూ ఎక్కువ చనువుగా అరమరికలు లేకుండా ఉండేవాళ్ళం! బహుశ మా యిద్దరి స్వభా వాలు ఒకలాటివే కావడం కారణం కావచ్చు. రాధ చాలా చిలిపిగా, అల్లరిగా, చలాకీదనం మూర్తీభ వించినట్టుండేది. తనెక్కడవుంటే ఆచోటు 'సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్'గా చేసేది. నేను మాత్రం అప్పటి నుండీకూడా 'మూగ బొమ్మ'నే.

నన్నూ, శాంతినీ వదిలేసి రాధను మాత్రం ఆపాదమస్తకం ఏడిపించేవారు అబ్బాయిలు. నేనయితే అలాటి కొంటె మాటలకు ఏడ్చేదాన్నేమోగానీ రాధ మాత్రం తేలికగా తీసుకోవడమేకాకుండా ఎంజాయ్ చేసేది వాళ్ళ అల్లరిని.

ఒక రోజు ఇంకా లెక్చరర్స్ రాని సమయంలో ఒక కుర్రవాడు గట్టిగా అడుగుతున్నాడు స్నేహి తుడిని, "ఏమేయ్ కృష్ణా! నువ్వు పాటలేం రాయడం లేదా నీ రాధమీదా?

మేం ఉలిక్కిపడ్డాం ఊళ్ళో 'ఆరాధన' ఆడు తోంది. అప్పట్లో . కృష్ణకూడా ఆప్రశ్నకు బిత్తర పోయినట్టే కనిపించాడు. అంతలో తేరుకుని నవ్వేసి "రాసినా అది అసలు వ్యక్తికి చేర్చేవాళ్ళెవరోయ్?" అన్నాడు.

నేను రాధకేసి చూశాను. ఓరగా వాళ్ళవేపు చూస్తూంది నవ్వు దాచుకుంటూ. నాకు ఒళ్ళు మండింది.

"వాళ్ళు అలా కూస్తుంటే వింటూ ఊరు కుంటావేం నాలుగు చివాట్లేయక?" అన్నాను కోపంగా!

"పోనిద్దు! కుర్రకుంకలు ... అనుకోనీ మన సొమ్మేంపోయింది?" అంది నిర్లక్ష్యంగా...

అంతటితో ఊరుకోక మర్నాడు మాపక్కనుండి నడుస్తున్న కృష్ణను చూడగానే సమయాసందర్భం లేకుండా ఉన్నట్టుండి అంది "కామూ 'కృష్ణ' అనే పేరు నాకెంతిష్టం తెల్సా? పేరులోనే కాదు పేరుపెట్టుకున్న మనిషిలోకూడా ఉంటుందేమో అందం!"

ఇంకా ఏమనేదోగానీ చటుక్కున నోరుమూసి చిన్నగా నవ్వుకుంటూ వెళ్ళిపోయాడతను. క్లాసు లోకి వస్తుంటే గుసగుసలు, నవ్వులు మొద లయాయి. తలవంచుకుని విసురుగా నాసీటులో వెళ్ళి కూర్చున్నా! తాపీగా హంసగమనంతో వచ్చి కూర్చుంది రాధ. "రాధా సమేతాకృష్ణా" అంటూ ఓ మూలనుండి పాట మొదలయింది గానీ లెక్చరర్ రావడంతో ఆగిపోయింది.

బి. ఎ క్లాసులో మొత్తం మేము ఎనిమిదిమంది అమ్మాయిలం ఉండేవాళ్ళం. ముందుబెంచీ అయితే లెక్చరర్‌కి మరీదగ్గరగా వుంటుందని తలెత్తిచూసేబాధ తగ్గించుకోవడంకోసం వెనకబెంచీలో కూర్చునే వాళ్ళం మేము ముగ్గురం! ఆరోజు ఎక్కడో లాస్ట్ బెంచీలో కూర్చునే కృష్ణ మావెనుక బెంచీలోకి బదిలీ అయ్యాడు.

ఇంకోసారి పొరబాటునో గ్రహపాటునో రాధ తెల్లచీర ఎరుపుజాకెట్టు వేసుకొచ్చిన రోజు కృష్ణ తెల్లని పాంట్‌లో ఎరుపు గీతల షర్టు టక్ చేసి వచ్చాడు. ఇక ఆ రోజు కృష్ణను వేధించారు కుర్రకారు.

"ఏం గురూ! కథ చాలావరకు వచ్చినట్టుందే! చెప్పుకుని కట్టుకున్నారా ఏమిటి?" అంటూ.

ఇలా ప్రారంభమైన కథ చాల దూరం పోయింది. అలా జరగడానికి రాధప్రోత్సాహం వుందని నాకు శాంతికి కూడా తెల్సినా... ఏమీ అనలేకపోయాము. పాపం అతగాడు నమ్మిన బంటులా రాధ ఎక్కడికి వెడితే అక్కడకు తిర గడం, ఆ పిల్లకోసం మతి పోగొట్టుకోవడం మొదలు పెట్టేసు.

ఇంతలో సంక్రాంతి సెలవులిచ్చారు. సెలవుల్లో బలవంతంచేసి వాళ్ళ ఊరికి లాక్కెళ్ళింది శాంతి మా యిద్దర్నీ! శాంతి వాళ్ళన్నయ్య బి. యి ఫైనల్ ఇయరు చదువుతున్నాడు. పరిచయానంతరం మాతో చాలా చక్కగా మర్యాదగా మాట్లాడాడు.

రెండ్రోజుల తర్వాత సింహాచలం వెళ్ళాలని ప్రోగ్రాం వేసింది శాంతి. బస్సులో వెళదామను కున్నాం! కానీ సురేష్ ఎగతాళి చేసాడు,

"అమ్మమ్మలలా బస్సుల్లో వస్తార్ట! ఆమాత్రం నడవలేరూ?"

"నడవలేక కాదులేవోయ్ .. ఊరికే శ్రమ పడడం దేనికని గానీ..." శాంతి అన్నయ్యను వెక్కిరించింది.

"మళ్ళా ఆ ప్రగల్భాలెందుకూ? ఒప్పుకోరాదూ చేతకాదని!" సురేష్ రెట్టించాడు.

"నేను ఎక్కగలనండోయ్ .. వీళ్ళద్దరికోసం 'ఊ' అన్నా!" అందిరాధ!

"చేతనయినవాళ్ళు చేసి చూపించాలండీ! మాటలు కాదు..." కవ్వించాడు.

"ఓ. కె నేను మీతోబాటు నడిచేవస్తా" రాధ ధోరణి శాంతికికూడా నచ్చలేదనిపిస్తోంది. ప్లెయిన్‌గా అనేసింది. సర్లే! నీకు మా కంపెనీ కన్న పందెం ముఖ్యమన్నమాట".

కానీ అన్నట్టుగానే వాళ్ళిద్దరూ నడిచే వచ్చారు. రాగానే ఉస్సురు మంటూ కూలబడింది రాధ. "నేరకపోయి పందేనికి దిగేనే బాబూ! కాళ్ళుపడి పోతున్నాయి..."

"నడవలేనంటూ ఎంత గోల చేసారో తెల్సా శాంతీ!" ఫిర్యాదు చేస్తున్నట్లు అన్నాడు సురేష్.

"మీరేం ఎత్తుకుని తీసుకొస్తానని మాట వరస కేనా అనలేదు రాధ కొంటెగా చూస్తూ అంది

"పోనీలెండి! ఇప్పుడు కాళ్ళు పట్టనా!" సురేష్ నవ్వాడు. సింహాచలం నుండి వచ్చాక కొత్తగా అనిపించిన విషయం సురేష్ రాధను ఏకవచనంలో పిలవడం! నేనూ శాంతీ మాట్లాడు కుంటుంటే తను మాత్రం అతనితో బాతాఖానీలోకి దిగేది.

రాధకు మగాలి అంటే యిష్టమేమో. అది ఏం చేసినా ఇతరుల నాకర్షించేట్టే చేసింది.

మేము వచ్చేసేటప్పుడు రాధ నడిగి అడ్రస్ తీసుకున్నాడు సురేష్.

కాలేజీ తెరిచిన రెండోరోజున సంబరంగా చెప్పింది రాధ." మా మామయ్య వచ్చాడోయ్ అంటూ!

ఈ మామయ్య గురించి వినడం యిదే ప్రథమం నాకు. అందుకే అడిగాను" బట్టతలా బుఱ్ఱమీసాలూ వుంటాయా "

ఛఛ ఛ చందమామ లాటి కుర్రాడిని ఎంత మాటన్నావే" అంది నొచ్చుకుంటూ.

ఆ చందమామను పరిచయం చేసిందినాకు. నేనెంత బిడియస్తురాలినో అంతకు రెట్టింపు మొహమాటస్థు అతడు. కానీ అతనేంచేస్తున్నా అతని చూపులూ, మనసూ రాధమీదే వుండడం గమనించా నాకొద్ది సేపటిలోనే. రాధ ఎదురుగా ఉన్నంతసేపూ అతని కళ్ళు వింతకాంతితో వెలగడం చూశాను.

తర్వాత అన్నాను రాధతో "మీ మావయ్య రాధాదేవి డివోటీ లాగున్నాడే!"

రాధ గర్వంగా నవ్వింది "పడిచస్తాడు తెల్సా! కట్టలు కట్టలు ఉత్తరాలు...కాదుకాదు ప్రేమాయణాలు రాసి పంపుతాడు. నెలకోసారి చూడాలని పిస్తుందంటూ పరుగెత్తుకు వస్తాడు..."

"పాపం పూర్ ఫెలో" అనుకున్నా మనసులోనే.

క్రిష్ణ తనకోసం పడిచస్తున్నాడని తెల్సినప్పటి నుండి అతన్ని నిర్లక్ష్యం చేయడం మొదలు పెట్టింది రాధ. అతను మాట్లాడబోతే విదిలించుకోవడం వెంటపడితే చీదరించుకోవడం చేయసాగింది.

ఓమూలనుండి పరీక్షలు తరుముకు వస్తుంటే మరొకవైపున 'కాలేజీడే' గురించిభారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మాక్లాస్ రిప్రెజెంటేటివ్ మాధవ్ అప్పుడప్పుడు ఏదన్నా సహాయం కావలిస్తే అమ్మాయిల వెయిటింగురూముకు వచ్చేవాడు. తనేముందు కల్పించుకుని పలకరించేదిరాధ. ఓరోజు అతను వెళ్ళిపోతుండగా గట్టిగానే అంది.

"టినోపాల్ 'రాజేంద్రకుమార్'లా వుంటాడు కదూ కాంతా! ఏమైనా మగవాళ్ళు పొడుగ్గావుంటే బావుంటారుసుమీ."

'టినోపాల్' అన్నది మాధవ్ కి మేంపెట్టిన నిక్ నేమ్. ఎప్పుడూ వైట్ డ్రెస్ వేస్తాడని ఆపేరు పెట్టామని అతడికీ తెల్సు. ఆ మాటలు అతను వినాలనే అందని కాంతికీ, నాకూ కూడా తెల్సు!

తర్వాత మాధవ్ ఏదో వంకమీద రాధతో మాట్లాడడానికి వచ్చేవాడు. వాళ్ళువేసే నాటకంలో హీరోయిన్ డైలాగును తెరవెనకనుండి పలకడానికి ఒప్పుకుంది రాధ. హీరో మాధవ్ గారే! అప్పటినుండీ రాధ కనబడగానే ఎదురుగా ఆనేవారు మా క్లాసువాళ్ళు "కృష్ణను వదిలి మాధవ్ ని పట్టింది. భాగ్యం!" అని

ఒకరోజు రాధ చాల సంతోషంగా కనబడింది. "ఏమిటేవ్ మరీ అంతలా నీలోనువ్వే సిగ్గుసిగ్గుగా నవ్వుకుంటున్నావ్ ఏమిటి కథ?" అనడిగింది కాంతి.

"ఆడపిల్లలెందుకు సిగ్గుపడతారు చెప్పు!" అంది రాధ దొంకతిరుగుడుగా.

"పెళ్ళి కుదిరితే..."అన్నాను.

'మరి అదేకథ! మానాన్న ముహూర్తం నిశ్చయించుకు రావడానికి వెళ్ళేరు." అంది చిన్నగా నవ్వుతూ.

ఉలిక్కిపడ్డాం నేనూకాంతీ."మరి మీమావయ్య?" సందేహంగా అడిగాను మనసులో అతనిమీద జాలి పడుతూ.

"బావుందమ్మా! బి. ఎస్. సి. ఫెయిలయి వ్యవసాయం చేసుకునే వాడికిచ్చి ఎలా పెళ్ళిచేస్తారు మావాళ్ళు? ఈ చంద్రశేఖర్ గారు ఎమ్. ఎస్ చేసి అసిస్టెంట సర్జన్ గా వున్నారు తెల్సా!" అంది కించిత్ గర్వంగా!

"అయితే వాళ్ళందర్నీ కుక్కల్లా వెంటఎందుకు తిప్పుకున్నావు?" అని అడగాలన్నంత ఆవేశం వచ్చిందిగానీ కాంతి కళ్ళతోనే వారించింది. అడగడంవలన ప్రయోజనం లేదు. గానీ మా స్నేహం చెడిపోతుంది కూడా! నోరుమూసుకుని వూరుకున్నారు.

కాంతితో సాయంత్రం హాస్టల్ కి వెళ్ళినప్పుడు చెప్పిందది. "మొన్న మా అన్నయ్య రాధ గురించి వెయ్యి ప్రశ్నలువేస్తూ ఉత్తరం రాశాడు. తన కెందుకు జాబులు రాయటంలేదో అడగాలిట...... పైగా ఇక్కడకు వస్తానంటూకూడా రాశాడు..... బాగా చీవాట్లు పెడుతూ రాశాననుకో. 'రాధకిప్పటికే చాలామంది వున్నారు ఆశలేం పెట్టుకోవద్దని."

"రాధ పెళ్ళి గురించి రాస్తే పాపం ఎంత ఫీలవుతాడో..." అన్నాను నిట్టూరుస్తూ!

పరీక్షల ముందు రాధ పెళ్ళి జరిగింది. అందరితోపాటు కృష్ణకూ శుభలేఖ యివ్వగలిగిన దాని కఠినత్వానికి ఆశ్చర్య మనిపించింది. ఉన్నట్టుండి కాలేజీ మానేసి ఇంటికి వెళ్ళాడు కృష్ణ! రాధ వెళ్ళిపోయిన చాల రోజులవరకు దిగాలుగా కనబడే వాడు మా టినోపాల్...

* * *

"ఎవరిగురించోయ్ అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావు?" నవ్వుతూ అడుగుతున్న మావారి మాటలతో ఆలోచనలనుండి తేరుకున్నాను.

"నే నెవరి గురించి ఆలోచిస్తాను, మీ గురించి తప్ప!"

"ఏం నన్నెవరూ ఎత్తుకపోకుండా ఎలా కాపాడ్డమూ అనా చింత." ఈయనకు థాట్ రీడింగ్ వచ్చునా ఏమిటీ అనిపించింది.

"నను కాపాడుకోవలసినంత బలహీనులు కారులెండి మీరు!" అని పైకి అన్నానుకాని మనసులో మాత్రం అనుకున్నా...

"రాధలాటి కొందరు ఆడవాళ్ళకు మగవాళ్ళ మనసులతో ఆడుకోవడం సరదా! వనిత తనంతట తనువిచ్చి కదిలిస్తే ఎలాటి ధీరుడైనా కరిగిపోతాడు. కాని మిమ్మల్ని రాధచేతిలో మరొక ఆటబొమ్మను కానివ్వకూడదనే నా ప్రయత్నం.'

★


* నమ్మకమునకు
* నూతన డిజైనులకు
* ఈనాటి అందమునకు
* సరసమైన ధరలకు
* గ్యారంటీగల వస్త్రములకు

ఎల్లప్పుడు గుర్తుంచుకొనండి

